ఈనాడు
సోమవారం జులై 23, 2012

# ఫార్మాలో రెండేళ్ల ఎం.ఎస్.

భారతదేశంలో ఫార్మా పరిశ్రమ బాగా విస్తరిస్తోంది. అదే సమయంలో ఈ రంగం నిపుణులైన అభ్యర్థుల కొరతను ఎదుర్కొంటోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌లోని ఏలియన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఫార్మాస్యూటికల్ అండ్ హెల్త్ సైన్సెస్, జేఎన్‌టీయూ (హైదరాబాద్)తో కలిసి రెండేళ్ల ఎం.ఎస్. ప్రోగ్రామ్‌లను రూపొందించింది. ఈ సంస్థ ఫార్మా పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మూడు రకాల స్పెషలైజేషన్లతో ఎం.ఎస్. కోర్సులను అందిస్తోంది. అవి...

- ఇండస్ట్రియల్ ఫార్మాస్యూటిక్స్
- ఫార్మాస్యూటికల్ ఎనాలిసిస్ అండ్ క్వాలిటీ కంట్రోల్
- డ్రగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ ఎఫైర్స్

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఈ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. బైలేయర్ ట్యాబ్‌లెట్ మెషీన్, ప్లానెటరీ మిక్సర్, వి బ్లెండర్, గ్రాన్యులేటర్, ప్రత్యేక



హెచ్‌పీఎల్‌సీ ల్యాబ్, తదితర ఆధునిక పరికరాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. రెగ్యులేటరీ ఎఫైర్స్ స్పెషలైజేషన్‌తో ఎం.ఎస్. ఫార్మా కోర్సులు మనదేశంలో చాలా తక్కువ సంస్థల్లో ఉన్నాయి.

బోధనలో ఫార్మా కంపెనీలకు చెందిన ప్రముఖులు పాలుపంచుకుంటారు. పరిశ్రమల సందర్శన శిక్షణలో ముఖ్య భాగం. కోర్సు రెండో ఏడాదిలో ప్రాజెక్టు రిపోర్టు సమర్పించాలి. ఎం.ఎస్. కోర్సులో ప్రవేశం కోసం జేఎన్‌టీయూహెచ్ ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్ష 9 ఆగస్టు 2012న జేఎన్‌టీయూలో జరగనుంది. ఇతర వివరాలు జేఎన్‌టీయూహెచ్ లేదా ఏలియన్స్ ఇనిస్టిట్యూట్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.